ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం 23 జూన్, 2024 | పేజీలు : 5

## హామీలు నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు...ఎంఎల్ఏ




**ప్రజాపక్షం/దేవరకొండ:** వచ్చే నెల నుండి రూ. 31 వేలకోట్లతో రుణమాఫీ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి సమావేశంలో పాల్గొన్న బాలునాయక్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో

మిగతా 5లో

# రైతాంగాన్ని ఆదుకుని అన్నపూర్ణ రాష్ట్రంగా మారుస్తాం

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకుని అన్నపూర్ణ రాష్ట్రంగా మారుస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడానికి ఆమోదం తెలిపిన సందర్భంగా శనివారం పోచంపల్లి పట్టణంలో ప్రధాన కూడలి నేతాజీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ చిత్ర పటానికి ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మొదటి ఆరు నెలల లోపే రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయడానికి క్యాబినెట్ ఆమోదం తెలపడం ఒక పండగ వాతావరణం అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతటి భారమైన సరే రైతుల పక్షపాతిగా ప్రభుత్వం రూ.31వేల కోట్ల రుణ మాఫీ చేయడానికి సన్నద్ధమైందని తెలిపారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఉన్న సాగునీటి కాలువలను పూర్తి చేసి రైతాంగానికి గోదావరి జలాలతో పంటలు నీరందించి సస్యశ్యామలం చేస్తామని మరోసారి పునరుద్ఘాటించారు.

త్వరలోనే అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు శుభవార్త తెలుపడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు కళ్ళలో సంతోషాన్ని చూస్తున్నామని అది చాలా ఆనందంగా ఉందని సందర్భంగా సిఎంకు క్యాబినెట్ కు శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి,సామ మధుసూదన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసులు,పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్,కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి,ఉపాధ్యక్షులు కాసుల అంజయ్య పక్కీరు నర్సిరెడ్డి,మల్లారెడ్డి,అర్జిపిఆర్ఎస్ కన్వీనర్ గునిగంటి రమేష్ గౌడ్,కౌన్సిలర్స్ భోగ భానుమతి,మోటే రజిత,పడాల సతీష్ చారి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్తాల రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు



## సాధారాణ కాన్పులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

## జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యంరానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించి, బాధ్యతాయుతంగా పని చేయాలని వైద్యులను సూచించారు. ఐసియులో బెడ్స్, డ్రగ్స్, నిరంతరం శానిటేషన్ చేపట్టాలని, ప్రసూతికి వచ్చే మహిళలకు సాధారణ ప్రసవం చేసేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రోగులకు మందులు కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను సూచించారు. ఆసుపత్రిలో జనరల్ క్యాజువాలిటి, ఆర్థోవార్డులను తనిఖీ చేసి రోగులతో అందుతున్న వైద్యం సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

అత్యవసరంగా కావాల్సిన వాటి కోసం నివేదికను రూపొందించాలని సూచించారు. అనంతరం అధికారుల హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నర్సోత్తం, డాక్టర్ నర్సింహ్మా, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

## పదవులు లేకున్నా

# ప్రజా సమస్యలపై పని చేయాలి :




**ప్రజాపక్షం/ రామన్నపేట:** పదవులు లేకున్నా ప్రజా సమస్యలపై పని చేయాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. స్తానిక ప్రభుత్వ వైద్యశాలకు వంద పడకల స్థాయి పెంచడానికి సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి చర్చిస్తానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. విద్యార్థులు ప్రభుత్వ స్కూల్‌లో చేరేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం 90 మంది విద్యార్థులు అడ్మీషన్ పొందడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. త్వరలో పాఠశాలలపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. కాగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్యులు సరిగా విధులకు హాజరు కాకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీటీసీలు ఎండి.రేహాన్, బడుగు రమేష్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డిలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గర్భిణీల పట్ల మహిళ డాక్టర్ దురుసుగా ప్రవర్తిస్తుందన్నారు. కాన్పులకై ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తుందన్నారు. అనంతరం ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సభ్యులు ఘనంగా సన్మానించారు. ఎంపీపీ పూస బాలమణిబాలనర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జడ్పీటీసీ పున్నా లక్ష్మి జగన్మోహన్, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకుబ్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పీఏసీఎస్ ఛైర్మన్ నంద్యాల భిక్షం, ఎంపిటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వనం హర్షిణి చంద్రశేఖర్, గోగు పద్మ, సత్తయ్యయాదవ్, గొరిగె నరసింహ, మాదూరి జ్యోతి, వేమవరం సుధీర్‌బాబు, ఏనుగు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

**.. ఎంపిపి వినతి**

మండలంలో పలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు ఉన్న ఖాళీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స నిర్మాణాలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాది కల్పించాలని ఎంపీపీ పూస బాలమణి బాలనర్సయ్య ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంలకు వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వ వైద్యశాల శిధిలావస్థకు చేరుకోవడంతో భారీ వర్షాలకు కురుస్తుందని, సరిపడా డాక్టర్లు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీగోడ, అతిధిగృహం చుట్టు ఉన్న ఖాళీ స్థలంలో మడిగెల నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని ఆమె కోరారు. రామన్నపేట స్టేషన్‌లో రద్దు అయిన రైళ్లను పునః ప్రారంభించాలనిక, భువనగిరి , చిట్యాల రోడ్డు వెంట సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.

## అనాథాశమంలో జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: స్థానిక ఫెయిత్ బంజారా చిన్నారుల నడుమ శనివారం నాగిరెడ్డి అక్షయ దంపతుల కుమార్తె మైత్రితోపాటు సిల్వి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్స్, అన్నదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్, రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.

## కుంచం రాము మృతి బిజెపికి తీరని లోటు



ప్రజాపక్షం/వేములపల్లి: మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు కుంచం రాము అకస్మాత్తుగా మరణించడం ఆ పార్టీకి తీరని లోటు అని బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్, రేపల పురుషోత్తం రెడ్డి అన్నారు. రాము మరణ వార్త విన్న వారు ఆయన నివాసాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం ఆయన పార్థివదేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు తుమ్మల పల్లి హనుమంత్ రెడ్డి కౌన్సిలర్, చిలుకూరు శ్యామ్, మండల పార్టీ అధ్యక్షులు చిర్ర సాంబమూర్తి, సీనియర్ నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, పెదమాం వెంకన్న, ప్రసాద్, లవయ్య, మట్టయ్య, ఉపేందర్, మహేష్, నరేష్, సతీష్, కళ్యాణ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలపై జెడ్పి సమావేశంలో ఎంపిపి గళం



ప్రజాపక్షం /నార్కట్ పల్లి : నల్లగొండ జిల్లా కేంద్రం లో నిర్వహించిన జిల్లా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశంలో నార్కట్ పల్లి సూది రెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి మండలంలో అపరిస్కృతంగా నెలకొన్న వివిధ సమస్యలను సభా దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వాటి పరిష్కారానికి కృషి చేసేలా ఆయన వాదనను ఆ సభ స్వీకరించింది.మండల సమస్యల పరిష్కార మార్గానికి కృషి చేసిన ఎంపిపికి నార్కట్ పల్లి మండల ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## మర్రిగూడ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణకు ఘన సన్మానం



ప్రజాపక్షం/మర్రిగూడః నల్లగొండ జిల్లా సర్వ సభ సమావేశం సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సినీ ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశ అనంతరం మరి కొద్ది రోజులలో పదవీకాలం ముగియనున్న సందర్భంగా నల్లగొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ నెంబర్ పాశం సురేందర్ రెడ్డి, మర్రిగూడ ఎంపిపి గండికోట రాజమణి హరికృష్ణకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కండువా కప్పి మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, దేవరకొండ ఎంఎల్ఏ బాలు నాయక్ పాల్గొన్నారు.

# అత్యాచారం చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి



ప్రజాపక్షం/నార్కట్ పల్లి : చెంచు జాతికి చెందిన మహిళను అక్రమంగా నిర్బంధించి 10 రోజులపాటు అత్యాచారానికి పాల్పడ్డ దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సభ్యులు దండు రవి డిమాండ్ చేశారు. శనివారం నార్కెట్ పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండి వెంకటేష్ యాదవ్, శివ లు చెంచు మహిళ యగు ఈశ్వరమ్మ కు పచ్చి మిరపకాయలు నూరి ఒళ్ళంతా పూసి రాత్రంతా చిత్రహింసలు పెట్టి,పైశాచికంగా దుర్మార్గంగా వ్యవహరించిన కామాంధులు కఠినంగా శిక్షించాలని అన్నారు. చెంచుల భూములను కౌలుకు తీసుకుని వాళ్ళ భూమిలో వాళ్ళనే వెట్టి బానిసలను చేసి, దినసరి కూలీ పెంచమన్నందుకు ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డరని, వివస్త్రను చేసి కంట్లో, మర్మాంగంలో కారం పోసి, పది రోజులుగా అత్యాచారం చేసి తీవ్ర చిత్ర హింసలు పెట్టారని తెలియ జేశారు. సభ్యసమాజం తలదించుకునే ఈ ఘటన నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో జరిగిందని తెలిపారు. ఇంతటి ఘతుకానికి వడికట్టిన నిందితుల పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ అసంపూర్తి భవనాలను పూర్తి చేయాలి



ప్రజాపక్షం/చింతపల్లి: అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవన నిర్మాణాలను పూర్తి చేయాలని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి కోరారు. శనివారం నిర్వహించిన జిల్లా పరిషత్ సమావేశంలో ప్రవీణ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన సన్న బియ్యం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారాన్ని, నాణ్యమైన గుడ్లను అందించాలన్నారు. గ్రామాల్లో పలు చోట్ల మిషన్ భగీరథ నీళ్ళు సరఫరా చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రవీణ కోరారు.

## రైతు బాంధవుడు రేవంత్‌రెడ్డి



ప్రజాపక్షం/చింతపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చడం కోసం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేయాలని క్యాబినెట్లో తీర్మాణం చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు బాంధవుడుగా నిలిచాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముచ్చర్ల యాదగిరి అన్నారు. స్థానిక శాసనసభ్యులు బాలు నాయక్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశాయి. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీని చేయుటకు క్యాబినెట్లో తీర్మాణం చేయడం హర్షనీయమన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట




ప్రజాపక్షం/మిర్యాలగూడ: రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. రూ.2లక్షల రుణమాఫీ ప్రకటన పట్ల హర్షిస్తూ శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకలజనుల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు జరిపేందుకు సీఎం చర్యలు చేపట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికి రూ.31వేల కోట్ల రుణమాఫీ జరిపేందుకు చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ.సలీం, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, నాయకులు బసవయ్య గౌడ్, బక్కారెడ్డి, వెంకటేశ్వర్లు, హరికృష్ణ పాల్గొన్నారు.

## మునుగోడు సమస్యలను పరిష్కరించాలని జెడ్‌పిటిసి వినతి




ప్రజాపక్షం/మునుగోడు : నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన చివరి జెడ్‌పి సమావేశంలో మునుగోడు జెడ్‌పిటిసి సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్మన్ నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్ పాల్గొని మునుగోడు మండలంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలపై మాట్లాడుతూ ఎలక్ట్రికల్ లోఓల్టేజి సమస్య మునుగోడు మండలంలోని కొరటికల్, మునుగోడు, చోల్లేడు, ఊకోండి గ్రామాలలో అధికంగా ఉందని మునుగోడు మండల కేంద్రంలో ప్రభుత్వ వాగు భూమిని కొంత మంది ఆక్రమించుకున్నారని మండల కేంద్రంలో శిదిలావస్థలో వున్న ప్రభుత్వ ఎస్‌సి బాలుర వసతి గృహాన్ని పూర్తిగా కూల్చి వేసి నూతన భవనాన్ని నిర్మించాలని గురుకుల పాఠశాల పక్క భవన నిర్మాణం కొరకు సర్వే నెంబర్ 10 లో గల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఊకోండి, కిష్టాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని మునుగోడు మండల కేంద్రంలో రోడ్డుకు ఇరు వైపుల అసంపూర్తి గా ఉన్న డ్రైనేజీ ని పునరుద్ధరించాలని నూతన గ్రామ పంచాయితీలకు పక్క భవనాలు నిర్మించాలని మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన మంత్రి మునుగోడు మండలంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను ఆదేశించారు.

## సైనిక్ స్కూల్‌కు ఎంపికైన గరిగంటి లలిత్ కుమార్



ప్రజాపక్షం/ శాలిగౌరారం: ఆరవ తరగతిలో అడ్మిషన్ పొందేందుకు జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆల్ ఇండియా సైనిక్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో నల్లగొండ జిల్లా,శాలిగౌరారం మండలం పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన గరిగంటి లలిత్ కుమార్ అర్హత సాధించారు. సైనిక్ స్కూల్లో సీటు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వమే అన్ని సౌకర్యాలతో విద్యను అందించనుంది. సామాన్య కుటుంబం నుంచి దేశభద్రత, సంరక్షణ కాపాడేటటువంటి సైనిక స్కూల్లో సీట్ రావడం పట్ల తల్లిదండ్రులు గరిగంటి శంకర్, శైలజ తో పాటు కుటుంబసభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## టిఎస్‌జెఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నాగబాబు

ప్రజాపక్షం/మునగాలః తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు అసోసియేషన్ ( టిఎస్‌జేఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన లింగంపల్లి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కమిటీ నాయకులు నాగబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ అసోసియేషన్‌లోకి వచ్చిన నాటి నుండి నాగబాబు అన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నారని,అసోసియేషన్ అభివృద్ధి కోసం జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎంతో కృషిచేసిన నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ర్షణీయమన్నారు.అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా గుర్తింపు లభిస్తుందని యాదగిరి తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరగీ దుర్గం బాబు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గట్టిగుండ్ల చిరంజీవి,సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి రవి,సూర్యాపేట పట్టణ వైస్ ప్రెసిడెంట్ తాప్సి అనిల్, పట్టణ కార్యదర్శి దేశగాని వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

## నిరంజన్‌కు ఆర్‌డిఆర్ నివాళి



ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట పట్టణానికి చెందిన వ్యాపారి ఉప్పల నిరంజన్ దశదిన కర్మలో శనివారం జరిగాయి. దీనికి టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, నాయకులు పోలేబోయిన నర్సయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల ఆనంద్, అయూబ్ ఖాన్ ఉన్నారు.

## కామ్రేడ్ అమృతారెడ్డి ఆశయాల సాధనకు కృషి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** కాంగ్రెస్ గుండాల చేతిలో హత్యకు గురైన కామ్రేడ్ అమృతారెడ్డి ఆశయాల సాధనకు ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూర్(ఎస్) మండలంలోని ఇస్తాలపురంలో పీడిత ప్రజల పక్షాన నిలుస్తూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేశారు. తన వ్యక్తిగత జీవితాన్ని వదులుకోని పేద ప్రజల కోసం పని చేసిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు కునుకుంట్ల సైదులు, డి రవి, బొల్లె వెంకన్న, బండి రవి, పెద్దింటి అశోక్ రెడ్డి, వి లింగయ్య, రాజేష్, రమేష్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి అనుమతులు లేకుండా బ్రాంచీలు నడుపుతున్న నారాయణ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిటివిపి రాష్ట్ర కార్యదర్శి రత్నావత్ వంశీ అన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలను నడుపుతున్నారని అన్నారు. విద్యాసంస్థల్లో కనీస వసతులు కల్పించకుండానే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు వసూళ్లు చేస్తున్నారని చెప్పారు. జీవో నెంబర్ 1ని తుంగలో తొక్కి పాఠశాలల యాజమాన్యాలు నోటు పుస్తకాలు, స్టేషనరి, యూనిఫాం, షూ, టై, బెల్టు, బ్యాగులను విక్రయిస్తున్నారన్నారు. ఇప్పటికైన విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉన్నారు.

# నిబంధనల మేరకు ప్రైవేట్ పాఠశాలల నిర్వహణ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ నియమ నిబంధనల మేరకే ప్రైవేట్ పాఠశాలలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీరామకవచం నాగరాజు, శ్రీనివాస్‌చారి, అహ్మద్, ఓరుగంటి శ్యాంసుందర్, నర్సిరెడ్డి, మహమ్మద్‌ఖాన్, సాయిశ్రీనివాస్, వరప్రసాద్, జయరాజ్‌లు అన్నారు. శనివారం ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై వారు ఆర్డీవో శ్రీనివాస్‌రెడ్డికి, డీఎస్పీ రాజశేఖర్ రాజుకు, ఎంఈవో బాలాజీనాయక్‌లకు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. పట్టణంలో వేలాది మంది విద్యార్థులకు విద్యబోధన చేస్తూ ఉపాధ్యాయులకు ఉపాది కల్పిస్తున్న తమపై పలు రాజకీయ పార్టీలకు చెందిన విద్యార్థి సంఘాల నాయకులు అసత్య ప్రచారాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల ఇష్టానుసారమే వారికి అనుకూలంగానే ఫీజులను వసూలు చేస్తున్నట్లు తెలిపారు. పాఠ్య పుస్తకాలు సరిపడా రాకపోవడంతో సొంతంగా ముద్రించినవి కాకుండా మార్కెట్‌లో అందుబాటులో ఉన్న వాటి రేటు ప్రకారమే విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో చార్లెస్, శ్రీపతి శ్రీనివాస్, అమరేందర్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, రియాజ్ పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ప్రజలకు అండ టిడిపి జెండా...



**ప్రజాపక్షం/ చౌటుప్పల్ :** బడుగు, బలహీన వర్గాల ప్రజలకు టిడిపి పార్టీ అండగా నిలబడిందని టిడిపి మునుగోడు ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య అన్నారు. చౌటుప్పల్ మండలంలోని తుప్రాన్‌పేట, దండుమల్కాపురం, ధర్మాజీగూడెం గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతే అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరిగిందని తెలిపారు. రాజకీయ అవకాశాలు కల్పించిన ఘనత కూడ టిడిపి దేనని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తిరిగి పునఃనిర్మాణం జరుగుతుందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో తిరిగి పార్టీని నిర్మాణం చేస్తున్నామని అన్నారు. తుప్రాన్‌పేట గ్రామశాఖ అధ్యక్షులుగా ఆర్జాల అంజిరెడ్డి, దండుమల్కాపురం గ్రామశాఖ అధ్యక్షులుగా బుర్ర ముత్యాలు, ధర్మాజీగూడెం గ్రామశాఖ అధ్యక్షులుగా గుర్రం యాదగిరి లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం, నాయకులు నల్ల పర్వతాలు, గుమ్మడి అంజిరెడ్డి, పాశం రఘుపతి, ముత్యాల పాపిరెడ్డి, దేప నగేష్, పిసాటి వెంకట్‌రెడ్డి, సుంకరి జంగయ్య, పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలాన్ని ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ రంగ సంస్థలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. దీంతో సింగరేణి విద్యుత్ ఉత్పాదనలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. దేశ ఆర్థిక స్వావలంబనలో సింగరేణి ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వాని వెన్నుదన్నుగా నిలుస్తున్నారని గుర్తుచేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రంగసంస్థలను ధ్వంసం చేస్తుందని ఆరోపించారు. సింగరేణి బొగ్గు గనులను కాపాడేందుకు జరిగే పోరాటంలో ప్రతి ఒక్కరు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, నాయకులు చెరుకు ఏకలక్ష్మి, మేకనబోయిన శేఖర్, వల్లపుదాసు సాయి కుమార్, కోట గోపి, వెల్పుల వెంకన్న, వీరబోయిన రవి పాల్గొన్నారు.

## ప్రథమ బహుమతి గెలుచుకున్న కిట్స్ కళాశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు కూచిపుడి హెరిటేజ్ ఆర్ట్స్ సొసైటీ అండ్ కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన సిద్ధేంద్ర ఆరాధానోత్సవం నృత్య ప్రదర్శనలో సాయిపల్లవి,పూజిత,అను, రాధాప్రియ,ప్రిన్సి,హర్షిత,నిహారకలు పాల్గొని ప్రథమ బహుమతి సాధించారని కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ శనివారం విలేకర్లకు తెలియజేశారు. నృత్యప్రదర్శనలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.గాంధీ,అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు,అడకమిక్ డైరక్టర్ నాగార్జున రావు, ఏవో కృష్ణారావు, నాగేశ్వరరావు అభినందించారు.

## సికిల్ సెల్ రక్తహీనత గుర్తించి క్యాంపులు నిర్వహించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** గిరిజన వసతి గృహాల్లో, ఆశ్రమ పాఠశాలల్లో సికిల్ సెల్ రక్తహీనత గుర్తించి ప్రత్యేక రక్త పరీక్షల క్యాంపులు నిర్వహించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. శనివారం కార్యాలయంలో వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వసతి గృహాలతో పాటు ఆశ్రమ పాఠశాలల్లో రక్తహీనత పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోదాడ, హుజూర్ నగర్ ఆసుపత్రుల్లో వారంలో రెండు రోజులు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనయి మాట్లాడుతూ సిబ్బంది మైక్రోస్కపిక్ ద్వారా రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనతతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి చికిత్స అందించాలన్నారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో, ఏరియా ఆసుపత్రుల్లో వైద్య ఆరోగ్య సిబ్బందిని సమన్వయంతో రక్త పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ పి వెంకటరమణ, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ నిరంజన్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జయశ్యాం సుందర్, డాక్టర్ నజియా, విస్తరణ మీడియా అధికారి కిరణ్ కుమార్, వీరయ్య, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణ పరిధిలోని గోవిందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పశ్య రామిరెడ్డి,పశ్య నర్సింహారెడ్డిధనలక్ష్మి ల జ్ఞాపకార్థం వారి కుమారుడు పశ్య ప్రవీణ్‌కుమార్ శనివారం రూ.10వేల విలువగల నోట్ పుస్తకాలు,పలకలు, పెన్నులు,పెన్సిల్,బాక్సులను 8,9 వార్డు కౌన్సిలర్లు చిలకబత్తిని సౌజన్య,బొల్లెద్దు ధనమ్మ,పాఠశాల హెచ్‌ఎం మాభాష సమక్షంలో పేద విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు దాతలు అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకరావాలన్నారు.విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందచేసిన ప్రవీణ్‌కుమార్‌ను కౌన్సిలర్లు,హెచ్‌ఎం శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో ఎస్‌ఎమ్‌సి కమిటీ చైర్మన్ పల్లా నాగలక్ష్మి, ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్,ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకవెళ్లాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజవకర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకవెళ్లాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ అన్నారు.శనివారం మండలంలోని బూరుగడ్డ గ్రామంలో హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలపేతం చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు.కార్యక్రమంలోవర్కింగ్ ప్రెసిడెంట్ బాలాజీ,ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి,గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి,సీతారెడ్డి,మోర్తాల కృష్ణారెడ్డి, దేవిశెట్టి రామ్మూర్తి,నాగిరెడ్డి, అంతయ్యనిర్మల, రేపాకుల కోటయ్య, పోతుల జ్ఞానయ్య, ఉస్తేల సైదిరెడ్డి, వీరయ్య, బూరుగడ్డ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు యరగాని భిక్షం, యరగాని గోపి, గురువులు, సైదులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించిన శ్రీలతారెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎలక సైదులు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబసభ్యులను శనివారం బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలతారెడ్డి పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె సైదులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ జర్నలిస్ట్ సైదులు మృతి బాధా కరమన్నారు.సైదులు కుటుంబానికి తనవంతు సహాయ సహకారాలు అందచేస్తానని తెలిపారు.కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి, బిజపి నాయకులు కొండా హరీష్,ఉమా మహేశ్వరరావు,పురాణం గోపి,కొల్లోజు నాగేంద్రచారి, బత్తుల ఉపేందర్, ములకలపల్లి నరసింహారావు, రమేష్, భార్గవ్ పాల్గొన్నారు.

# మాదారం గ్రామానికి బస్సును పునరుద్ధరించాలి



**ప్రజాపక్షం/బీబీనగర్:** బీబీనగర్ మండలం మాదారం గ్రామానికి బస్సును పునరుద్ధరించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటి సభ్యులు వెలువర్తి శ్రీకాంత్ మహా రాజ్ కోరారు. బస్సును పునరుద్ధరించాలని కోరుతూ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్‌కు శని వారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నడిచే బస్సు కరోనా కారణంగా నిలిపివేశారని, కొన్ని సంవత్సరాలుగా గ్రామానికి బస్సు రాకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిరివేణి కుంట, మాదారం, రావిపహాడ్, రావిపహాడ్ తండా, ముగ్దుంపల్లి, గొల్లగూడెం గ్రామాల ప్రజలు ఉద్యోగ రీత్యా, వందలాదిమంది విద్యార్థులు తమ చదువుల కోసం నిత్యం భువనగిరి జిల్లా కేంద్రానికి ప్రయాణి స్తుంటారని తెలిపారు. వేళకు ఆటోలు రాక, బస్సు సౌకర్యం లేక గంటల తరబటి రోడ్ల వెంట ఆటోల కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. గ్రామానికి బస్సు రానప్పుడు ఉచిత బస్సు సౌకర్యాన్ని మహిళలు ఎలా ఉపయోగించుకుంటారని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి బస్సును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.
లేనిపక్షంలో నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వ హిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు శివ శంకర్ పాల్గొనారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక వడ్డేర కాల నీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అన్నప్రా సన కార్యక్రమం అంగన్‌వాడీ టీచర్ సునిత ఆధ్వ ర్యంలో అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలంద రిని అంగన్‌వాడీ పాఠశాలలకు పంపించాలని పిల్లల తల్లితండ్రులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం పోషకాహారంతో పాటు విద్యార్థులకు తెలివితేటలను పెంపొందించేందుకు ఆట, పాటలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలి పారు. ఈకార్యక్రమంలో ఆయాలు, తల్లితం డ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి మున్సిపా లిటీలోని పలు వార్డులలో పలు అభివృద్ధి పనులు చేయ డానికి కౌన్సిల్ ఆమోదం తెలిపింది. శనివారం మున్సి పల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశ ములో పురపాలక సంఘం నందు 13వ వార్డులలో నీటి సరఫరా నిర్వహణ నిమిత్తం రూ.22 లక్షలు, పురపాలక సంఘ పరిధిలో డ్రెయినేజీ నిర్మాణముల కొరకు రూ.12 లక్షలు తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా నర్సరీ నిర్వహణ రూ.5 లక్షలతో పట్టణ ప్రగతి 15వ ఆర్థిక సంఘం సాధారణ నిధులచే పనులు చేపట్టుటకు తీర్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కె వీరా రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, భోగ భానుమతి, మోటే రజిత, దేవరాయ కుమార్ కోఆప్షన్ సభ్యులు జల్దిజల్ది నర్సింహ, మేనేజర్ శ్రీనివాస్ స్వామి, ఏఇ శ్రీరాములు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమష్టిగా నల్లగొండ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దాం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ కారణంగా అభివృద్ధి పనులు ఆగిపోయాయని, ఇక నుంచి పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు శరవే గంతో పూర్తి చేస్తామని చెప్పారు.మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి సహకారంతో పాలక వర్గ సభ్యులంతా సమిష్టిగా నల్లగొండ పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శని వారం నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలోని సమా వేశ మందిరంలో మున్సిపల్ సాధారణ సమావేశం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపా లిటీలో 270 కోట్లతో అమృత్ 2 పనులు ప్రారంభమ య్యాయని, త్రాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని తెలిపారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉద్యో గులు సిబ్బంది సమన్వయంతో పని చేయాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతతో పని చేయాలని, పట్టణ అభివృద్ధి కోసం తమతో కలిసి పనిచేయని వారు స్వచ్ఛందంగా వెళ్లిపోవచ్చని హెచ్చరించారు.ఈ సమావే శంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు బొడ్డుపల్లి లక్ష్మి , పున్న వెంకట్ రెడ్డి, జేరిపో తుల అశ్విని,యామ కవితా రాణి, పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




**ప్రజాపక్షం/కోదాడః** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పిసిసి ప్రతినిధి చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు వంగవీటి రామారావులు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రైతు రుణమాఫీ అమలుపై మంత్రి మండలి సమావే శంలో నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు రైతుల పక్షాన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కోర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు,పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షుడు షేక్ ముస్తఫా,కిసాన్ సెల్ వివిధ మండలాల అధ్యక్షులు గోపాల్,భూక్య రవి,కొలిశెటి బుచ్చిపాపయ్య,ఐఎన్ టియూసి నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల శ్రీను,అలీ, మైలారి శెట్టి సాయి, సైదయ్య,వీర బాబు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు ఆప్షన్ మూడుని వెనక్కి తీసుకోవాలని ధర్నా



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ పట్టణం బయట నుండి బైపాస్ రోడ్డు అలైన్మెంట్ ఆప్షన్ ఒకటి అలాగే ఆప్షన్ రెండుని కాదు అని మూడు ని ఎంచుకోవడంతో సుమారు మూడు వేల మంది మధ్యతరగతి వారు వారి ఇండ్ల స్థలాలను అలాగే ఇండ్లను కొల్పేయే అవకాశం ఉందని వెంటనే మూడవ ఆప్షన్ ఉపసంహరించుకోవా లని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ లో ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ బైపాస్ నేషనల్ హైవే 565లో అలైన్మెంట్‌లో మంత్రి ఆలోచన ఉపసంహరించుకోవాల న్నారు. గత ఎన్నికల్లో ప్రజల ఓట్లతోని గెలిచి ఆ ప్రజలనే ఇబ్బందులకు గురి చేస్తే రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అభి వృద్ధి అనేది ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి తప్ప వారి లాభం కోసం ఉండకూడదు అన్నారు.గత కొన్ని ఏండ్లుగా రూపాయి రూపాయి పొదుపు చేసిన మధ్యతరగతి, పేదల ఇండ్లు స్థలాలు కోల్పోతు న్నారు.అభివృద్ధి పేరుతో అరాచకాలు చేస్తున్నారు అని ఇకనైనా వారు అమలు చేయాలనుకుంటున్న ఆప్షన్3 ను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పార్లమెంట్ కోకన్వీనర్ పిల్లి రామరాజు,చెనమోని రాములు,పోతే పాక లింగస్వామి, ఫకీరు మోహన్ రెడ్డి, పెరిక ముని కుమార్,మిర్యాల వెంకటేశం, దాయం భూపాల్ రెడ్డి, కంకణాల నాగిరెడ్డి,బొగరి అనిల్ కుమార్, భూ నిర్వా సిత బాధ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మాణాలు చేపడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం

**ప్రజాపక్షం/మర్రిగూడః** మండలములోని అంతంపేట గ్రామంలో రైతు వేదిక ముందు గ్రామపంచాయతీకి అప్పగించిన ఖాళీ స్థలములో కొందరు అక్రమ నిర్మా ణాలు చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదుపై శనివారం ఎంపి డిఓ సి మున్నయ్య, ఎస్సై కె రంగారెడ్డి తో, అంతంపేట గ్రామానికి వెళ్లి ఆక్రమణకు గురైన స్థలాల వద్ద పశు వుల షెడ్డు వారికి సోమవారం లోపు అక్రమ నిర్మా ణాలు తొలగించాలని లేనిచో చట్ట ప్రకారము చర్యలు తీసుకోబడతాయని ప్రభుత్వ స్థలములో అక్రమంగా ఉన్న అన్నింటికి గ్రామ పంచాయితీ నుండి నోటీసులు జారీ చేయుటకు సూచించారు, వీరి వెంట పంచాయితీ కార్యదర్శి,బంతిలాల్, గ్రామ ప్రజలు ఉన్నారు

## కేంద్రమంత్రిని కలిసిన మండల బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** బొగ్గు గనుల కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డిని బిజెపి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుమారస్వామి పాల్గొన్నారు.

## విఆర్‌ఓలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పూర్వ గ్రామ రెవెన్యు అధికారు లను రెవెన్యు శాఖలోకి తీసుకోవాలని విఆర్‌ఓల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీశైలం అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాల యంలో యాదాద్రి భువనగిరి జిల్లా పూర్వ గ్రామ రెవెన్యూ అధికా రుల సంఘం తరపున జిల్లా కలెక్టర్‌కి పూర్వ వీఆర్వోల సమస్య లను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖలోకి వెళ్లిన పూర్వ విఆర్‌ఓలను మాతృశాఖలోకి తీసుకొని రెవెన్యూ శాఖను బలో పేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుర్రాల బాలకృష్ణ, కే.శ్రీనివాస్, దబ్బేట కృష్ణ, శ్రీరామ్ రమేష్, నర సింహారెడ్డి, శ్రీనివాస్, శంకర్, రాకేష్ సత్తయ్య, అజ్మత్ పాషా, బిక్ష పతి, సత్యనారాయణ, జహంగీర్ అలీ ఉపేందర్, జ్యోతి నవనీత తదితరులు పాల్గొన్నారు.

## పాల రైతుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :**పాల రైతుల పెండింగ్ పాల బిల్లు లని వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ అధ్వర్యంలో విజయ డెయిరీ డీడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా బిల్లులు రాకపో వడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్ర మంలో పాల సంఘం చైర్మన్‌లు కోయగూర మల్లికార్జున్, ఎల్లంల వెంకటేశం, నరాల చంద్రయ్య, చిక్కుల్ల పాండు, రాసాల రాజు, రాసాల నవీన్, కోయకూర కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమం



**ప్రజాపక్షం/భువనగిరి :** స్థానిక 8వ వార్డులో ఉప్పలమ్మ పండుగ సందర్భంగా కాలనీలో పేరుకుపోయిన చెత్త చెదారాలను కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ఆద్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయిం చారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డ్ కౌన్సిలర్ విజయ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# త్వరలో ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టు పూర్తి చేస్తాం

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** ఉమ్మడి నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులను రానున్న మూడు నాలుగేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని త్వరలో ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించి ప్రాజెక్టు పనుల పూర్తికి అవసరమైన చర్యలు తీసుకుంటారని, రాజకీయాలకతీతంగా జిల్లా అభివృద్ధే ధ్యేయంగా అందరం కలిసి పనిచేద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. శనివారం నల్లగొండ జిల్లా పరిషత్ చివరి సర్వసభ్య సమావేశం చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి ఈ సమావేశానికి హాజరయ్యారు.




సమావేశంలో వివిధ మండలాల జెడ్పీటిసిలు, ఎంపిపిలు, లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల్లో తమ ప్రభుత్వం రైతులకిచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 లోగా ఏకకాలంలో 31వేల కోట్లతో 2 లక్షల వరకు రుణమాఫీ చేయబోతుందన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా 2 లక్షల రుణమాఫీ చేయలేదని, గత ప్రభుత్వాలు చేసిన విడతల వారి రుణమాఫీ వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం కలుగలేదని విమర్శించారు. దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అధిగమించేందుకు ప్రతి నియోజకవర్గానికి రెండు కోట్ల రూపాయలు ఇప్పించే విధంగా మంత్రి చొరవ చూపాలని ,అలాగే విద్యుత్ లైన్ల మార్పుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, శాసనమండలి సభ్యులు నర్సిరెడ్డి, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్‌పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జెడ్‌పిటిసిలు,ఎంపిపిలను ఘనంగా సన్మానించారు.

## వ్యవసాయం దండగ కాదు: వ్యవసాయం పండుగ

**ప్రజాపక్షం/ఆలేరు :** వ్యవసాయం దండగ కాదు వ్యవసాయం పండుగ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్ బేటిలో రెండు లక్షల రైతు రుణమాఫీకి నిర్ణయం తీసుకోవడం సంతోషమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యవసాయ శాఖ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా అధికారులు చూడాలన్నారు. డిసెంబర్ 12, 2018 నుండి 9 డిసెంబర్ 2023 మధ్యలో తీసుకున్న రైతుల రుణమాఫీ అవుతాయన్నారు. రైతు భరోసాకు కూడా మంత్రివర్గం ఉప సంఘం నియమించమన్నారు. అర్హులైన వారందరికీ రైతు భరోసా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అనురాధ, ఏడిఏ వెంకటేశ్వర్లు, మండల ఎంపీపీ గంధమల్ల అశోక్, గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, ఆలేరు మండల వ్యవసాయ అధికారి దీప్తి, మోట కొండూరు మండల వ్యవసాయ అధికారిని సుజాత, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఉట్కూరు



సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజాన భాస్కర్, పోరిల్లా సతీష్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, కాంతి నాగరాజు, గాజుల, దశరథ, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, కర్రె అజయ్, పర్రె రమేష్, సైదాపురం సురేష్, కాసుల భాస్కర్, దూసరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువతకు సాధ్యం కానిది ఏదీ లేదు



**ప్రజాపక్షం/ఆలేరు :** మత్తు పానీయాలకు శక్తులు పని చేస్తున్నాయి వాటిని తిప్పుకొట్టాలంటే యువతకే సాధ్యం అవుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఏసీపి రమేష్ అన్నారు. శనివారం ఆలేరు నియోజకవర్గంలో వెంకటరమణ కళాశాలలో యువతకు మత్తు పానీయాల నిర్మూలన కార్యక్రమం పై అవగాహన సదస్సు కార్యక్రమంలో వారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా యువత గంజాయికి అలవాటు కాకూడదు అన్నారు. అదేవిధంగా మత్తు పానీయాలు చాక్లెట్ల ద్వారా వస్తున్నాయి. వాటిని పసిగట్టి దగ్గర్లో ఉన్న పోలీసు శాఖకు అదేవిధంగా గ్రామంలో ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. యువత చెడుబాటలో నడవద్దని సూచించారు. యువత పాడై తల్లిదండ్రులకు ఇబ్బంది పెట్టకూడదని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ అయ్యప్పను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ కొండలరావు, ఎస్ఐ వెంకట శ్రీను, టౌన్ అధ్యక్షుడు ఎజాస్, ఉట్కూరు సురేష్, ముదిగొండ శ్రీకాంత్, సాగర్ రెడ్డి, జహంగీర్, రమేష్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ భూములకు నష్టపరిహారం పెంచాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** త్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారాన్ని పెంచాలని వలిగొండ మండలం గోకారం గ్రామ రైతులు శనివారం చౌటుప్పల్ ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతులతో ఆర్డీఓ సమావేశమయ్యారు. ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం వివరాలను రైతులకు తెలిపారు. గోకారం గ్రామ పరిధిలో ఎకరాకు రూ.11 లక్షల నష్టపరిహారం తక్కువగా ఉందని రైతులు ఆర్డీఓ చెప్పారు. భూమికి భూమి లేదా చౌటుప్పల్, హైద్రాబాద్ ప్రాంతాల్లో వెయ్యి గజాల ఇంటి స్థలం ఇచ్చేలా చూడాలని వేడుకున్నారు. రైతుల నుండి వచ్చిన డిమాండ్లను ప్రభుత్వానికి పంపుతామని ఆర్డీఓ చెప్పారు. త్వరలోనే గ్రామ పరిధిలో రోడ్డు నిర్మాణంలో కోల్పోతున్న భూములను సర్వే చేసి, భూమి పోజిషన్ ఉన్న వారికి నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని ఆర్డీఓ తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ సర్వేయర్ వెంకటయ్య, సినియర్ అసిస్టెంట్ సురేందర్ శర్మ, గ్రామ మాజీ సర్పంచ్ గుండు దానయ్య,తుర్కపల్లి మాధవిసురేందర్, రైతులు బొయపల్లి మల్లారెడ్డి,నారి వెంకటేశం,శ్రీకాంత్,సోలిపురం మల్లారెడ్డి, నర్సిరెడ్డి, కె.నరెష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరం



**ప్రజాపక్షం/కోదాడః** జర్నలిస్టు ఉపేందర్ మాతృమూర్తి మృతి బాధాకరమని కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. శనివారం మండలంలోని కాపుగల్లు గ్రామానికి చెందిన టివి రిపోర్టర్ ఉపేందర్‌గౌడ్ మాతృమూర్తి ఇటీవల మృతిచెందడంతో టియూడబ్ల్యూజే (143) యూనియన్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉపేందర్‌గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.11 వేల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లకు ఎవరికైనా ఆపద వస్తే సంఘం తరపున ఎప్పుడు ముందుంటామని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్,వెంకటనారాయణ, నాగరాజు, నజీర్, శేఖర్, పవన్‌కుమార్, సైదులు, శ్రీహరి, రామారావు, శ్రీనివాస్, అంజి, వీరబాబు పాల్గొన్నారు.

## 11క్వింటాళ పిడిఎస్ బియ్యం పట్టివేత




**ప్రజాపక్షం/తిరుమలగిరి:** అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ చేసిన వ్యక్తిని పట్టుకోని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని రాజా నాయక్ తండా గ్రామ పంచాయతీలో మాలోతు రంగమ్మ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 11 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ధరావత్ బిచ్చ అనే వ్యక్తి మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వా బియ్యాన్ని తక్కువ రేటుకు కొనుగోలు చేసి నిల్వ ఉంచినట్లు తెలిపారు. ఇక్కడి నుండి బియ్యాన్ని వేరే ప్రాంతాల్లో అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. బిచ్చపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హామీలను నెరవేర్చడంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదు...ఎంఎల్ఏ

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని, ఎన్నికల సమయంలో ఏ హామీలను ఇచ్చామో వాటన్నింటిని విడతల వారిగా నేరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ కోసం అన్ని సమకూరుస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో వచ్చేనెల జులైనుండి రుణమాఫీ అమలవుతుందని రూ. 31వేల కోట్లతో రైతు రుణమాఫీ జరుగుతుందని వెల్లడించారు. ప్రభుత్వం చేయబోయే రుణమాఫీని తట్టుకోలేక ప్రతిపక్ష నాయకులు నోరుజారి ఏవేవో మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అతిపేదలకు ముందుగా మంజూరు చేస్తామని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేయించి రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా జెడ్పిటిసిలను, ఎంపిపిలను సన్మానించారు.

## నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాంసింగ్



**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతుల స్వీకరించిన కలెక్టర్ నారాయణరెడ్డిని శనివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచులు నాగరాజు, సీత్య తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు రాకుండా తగు జాగ్రత్త తీసుకున్నాం



**ప్రజాపక్షం/ఆలేరు :** యాదాద్రి భువనగిరి జిల్లాలోకి నకిలీ విత్తనాలు రాకుండా నాలుగు స్కాట్లను ఏర్పాటు చేశామని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలో మాట్లాడుతూ 224 ఎరువుల దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో రైతులకు సరిపడా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఇప్పటికి చాలామంది రైతులకు పంపిణీ చేశామని వివరించారు. గ్రామాలలో ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉండి పంట దిగుబడిపై తగు సూచనలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఏమైనా రైతులకు అనుమానం ఉన్నట్లయితే అధికారులను సంప్రదించాలని కోరారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహణ



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకము 20/23/24 సం.నకు సంబంధించి 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక ఓపెన్ ఫోరం శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ఎంఎ కృష్ణన్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భాస్కర్, ఏడిపి శ్యామల, సహాయ విజిలెన్స్ అధికారి చండీరాణి, అంబుడ్స్ మెన్ వీరమల్లు, ఆదిత్య, ఎపీఓ కృష్ణమూర్తి,ఎంపీవో మాజిద్, ఏఈ వెంకటేష్, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పి రమేష్, ఇజిఎస్ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు, మేట్లు సోషల్ ఆడిట్ టిం సభ్యులు పాల్గొన్నారు.